సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

మణుగూరు టౌన్, దుమ్ముగూడెం, అశ్వారావుపేట రూరల్‌లో

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...






గురువారం 30, జనవరి 2025 | 8 పేజీలు


## సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన

# త్వరితగతిన పూర్తి చేయాలి



- సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి
- వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలి
- ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు, సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్‌లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను గురువారం పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరులో 7, బూర్గంపాడులో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

2వ పేజీలో...





# పులిగుండల ప్రాజెక్టుకు సందర్శకులు పెంచేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రకృతి సోయగంతో కనువిందు చేస్తున్న పులిగుండల ప్రాజెక్టు ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు

అడవులను, ప్రాణవాయివు ఇచ్చే ప్రకతిని మనం కాపాడుకోవాలి

అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జనవరి -29:** పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. 2లో..

## దుర్గంధం వేదజల్లుతున్న

# "పెద్ద బజార్"

- చోద్యం చూస్తున్న అధికారులు!!
- ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న బిజినెస్ టైకూన్లు







**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పేరు చెబితే సిరుల తల్లిగా విలసిల్లుతున్న సింగరేణి సంస్థ గుర్తుకు వస్తుంది. సింగరేణి ముఖ్య కేంద్రం కొలువైన కొత్తగూడెం పురపాలక పట్టణంలో రాతి యుగం ఆనవాళ్లు కనిపిస్తున్నాయి వివరాల్లోకి వెళితే కొత్తగూడెం నగరం నడి బోడ్డున ఉన్న 32 వ వార్డు పెద్ద బజార్, జ్యూయలరి బజార్ మధ్యలో ఉన్న ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ పరమ అద్వాన్నంగా ఉంది. వారంతా కొత్తగూడెంని శాసించే బడా వ్యాపారులు. కొత్తగూడెంని జిల్లా కేంద్రం కావడంతో నిత్యం కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుంటారు. ప్రతి రోజు వేలాదిగా తమ అవసరాలకు కొత్తగూడెం నగరం పెద్ద బజార్, చిన్న బజార్లకు వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే బజార్లు అవి, కాని విశేషం ఏమిటంటే సదరు వ్యాపారులు రాతి యుగం నాటి ఆదిమానవులని తలపిస్తున్నారు. స్వచ్ఛ భారత్ అని నినదిస్తున్న ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న వైనం స్థానిక పెద్ద బజార్ లోని సుమారు 30 మంది వ్యాపారుల ఇండ్లకు మరుగు దొడ్లు నిర్మించారు. 2లో

## ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల, రైతు భరోస్తా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలి

సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్

ఖమ్మం అర్బన్ తాసిల్దార్ కు వినతి ధర్నా







7లో

## భర్త ఇంటి ఎదుట భార్య దీక్ష

ప్రేమించి పెళ్లి చేసుకుని మొహం చాటేసిన భర్త



2లో

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ కాపురానికి మాత్రం ఇష్టపడక మొహం చాటేయడంతో ఏం చేయాలో పాలుపోక భర్త ఇంటి ముందు కుటుంబంతో కలిసి భార్య దీక్షకు దిగిన సంఘటన బుధవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడుపల్లి గోపికృష్ణ కలకోట గ్రామానికి చెందిన చవల పూజిత ఏడాది క్రితం ప్రేమించుకున్నారు విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు.

# సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించి, ఈనెల 31 తేదీ లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్‌స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు. పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. రూ 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు.సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి రూ 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు.వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత, నీటి సరఫరాలో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెంలను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.హరితహారంలో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్లాంటేషన్‌లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండల ప్రాజెక్టుకు సందర్శకులు పెంచేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి







సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలువారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆరోగ్యమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటేజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన బాలుర గురుకుల పాఠశాల, వసతి గృహన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం, సమస్యలను స్వయంగా అడిగి రాసుకున్నారు. మంచినీటి ట్యాపులు లీకేజ్ నీకు గమనించిన కలెక్టర్ స్వయంగా టాప్ ను బిగించారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారి ని, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న అన్నంను పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహం, పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు, వసతులు నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

# దుర్గంధం వేదజల్లుతున్న "పెద్ద బజార్"

మొదటి పేజీ తరువాయి

కానీ సెప్టిక్ ట్యాంక్ నిర్మించలేదు. వారి మల మూత్రాలు మున్సిపల్ డ్రైనేజీ లోకి వదిలేస్తున్నారు. ఆదిమానవులు ఆ కాలంలో మల మూత్రాలు బహిరంగంగా వదిలేసేవారు. ఈ 21 వ శతాబ్దంలోని నవీన యుగంలో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వ్యాపారులను చూసి స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణం నోటిఫైడ్ ఏరియాగా, మున్సిపాలిటీ గా,ఇప్పుడు కోర్పొరేషన్ గా వృద్ధి చెందుతున్న తరుణంలో దశాబ్దాలుగా ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం అందుతుందని స్థానిక ప్రజానీకం ఎదురు చూస్తున్నారు. అక్కడి ప్రజలు ఎన్ని సార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు కిం కర్తవ్యం మునిసిపల్ కమిషనర్, టి పి ఓ, శాసానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులు వంటి పెద్ద వ్యవస్ద ఉన్నటువంటి పురపాలక సంఘం పన్నులు వసూలు చేసి చేతులు దులుపుకొంటున్నారా అని ప్రశ్నలు వేలులువెత్తుతున్నాయి. వీరికి సెప్టిక్ ట్యాంక్ లేకున్నా ఇంటి పెర్మిషన్ ఎలా ఇచ్చారు,సెప్టిక్ ట్యాంక్ లేకుండా ఇల్లు నిర్మిస్తే అధికారులు ఎం చేస్తున్నట్లు దశాబ్దాలుగా డ్రైనేజీ వ్యవస్థను గాలికి వదిలేసిన వారిపై చర్యలేవని.. ప్రజల ఆరోగ్యాల తో చేలాగాలడటం ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దశాబ్దాలుగా డ్రైనేజీ క్లినింగ్ చేయడం లేదు దుర్గంధం వెదచల్లుతున్న దుకాణాలసముదాయాలు, నిత్యం రద్దీ గా ఉండే ప్రజలకు కనీస రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పురపాలక శాఖ వెంటనే సదరు వ్యాపార వర్గాల గృహలను పరిశీలించి సెప్టిక్ ట్యాంక్ నిర్మానించే దిశ గా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కొత్తగూడెం పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కి అధిక ఆదాయం సమకురుస్తున్న వ్యాపార వ్యవస్థ ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు,మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తగు చొరవ చూపించి ఈ సమస్యను పరిష్కరించాలని తోటి వ్యాపారస్తులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాసిల్దార్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం 1217/ 2016 మాతృ సంఘం క్యాలెండర్లు ఎమ్మార్వో వివేక్ చేతుల మీదుగా, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి, వారాధి సత్యనారాయణ(కార్యదర్శి) వారి ఆధ్వర్యంలో 2025క్యాలెండర్నలను ఎమ్మార్వో చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులు రాజకీయంగా,ఆర్థికంగా, స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ మీ జాతి మనుగడ కొరకు పాటుపడాలని విశ్వబ్రాహ్మణ సంఘీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ బ్రహ్మం నూతన ఆలయ కమిటీసభ్యులు ఎమ్మార్వో వివేక్ ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొగులోజు సీతారామాచారి, కాసర్ల రామారావు, బ్రహ్మంగారి గుడి ఆలయ నూతన కమిటీ అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలచారి, కార్యదర్శి మోతుకూరి రవి,కోశాధికారి జుజ్జూరి ప్రభాకరాచారి, బసవపాత్రుని తిరుపతి,అక్కినపల్లి వెంకటేశ్వర్లు,మమిళ్ళపల్లి వెంకటాచారి, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మస్నా శ్రీనివాస్ రావు, చేకూరి శేఖర్ బాబు,గోపాల్,అద్దంకి జోగేశ్వరచారి పాల్గొన్నారు.

# భర్త ఇంటి ఎదుట భార్య దీక్ష

మొదటి పేజీ తరువాయి

అబ్బాయి బంధువులు, అమ్మాయి తల్లిదండ్రులు కలిసి ఏడాది క్రితం ఖమ్మం లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పెళ్లి చేశారు. ఆరోజు సాయంత్రం గోపికృష్ణ హైదరాబాదులో తన పని చేస్తున్న ఉద్యోగం వద్దకు వెళ్లాడు. తరువాత అమ్మాయిని తీసుకెళ్తానని చెప్పి నమ్మించాడు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా రాకపోవడంతో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టారు. కొంతకాలం తర్వాత తీసుకెళ్తానని చెప్పాడు కానీ తీసుకువెళ్లకపోవడం మరోసారి పెద్దలు అడుగగా అయ్యప్ప మాల ధారణ చేశానని తర్వాత తీసుకెళ్తానని నమ్మించాడు. ఎంతకు రాకపోవడంతో ఏం చేయాలో పాలుపోక బ్రాహ్మణపల్లిలో భర్త ఇంటి ముందు తల్లిదండ్రులతో కలిసి పూజిత దీక్షకు దిగింది. భర్త కుటుంబీకులు తాము చేసేది ఏమీ లేదని చెప్పడంతో దీక్ష కొనసాగిస్తుంది.

# శ్రీ ముత్యలమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పణ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణంలోని గాంధీ నగర్ ఐదో వార్డ్ లో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి కేశపురం జగన్నాధపురం గ్రామం మధ్యలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం పెద్దమ్మ తల్లి గుడి ఆలయం కమిటీ సభ్యులు బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి డైరెక్టర్లలు ఎస్ పవీ ఆర్ కె ఆచార్యులు పెద్దమ్మతల్లి ప్రధాన అర్చకులు రమేష్ అయ్య, పురోహితులు ఇంజమూరి మురళి, విశ్వ హిందు జిల్లా అధ్యక్షుడు చిలుకూరి నాగేశ్వరరావు, పండు కృష్ణార్జున రావు, ఎం రంగమ్మ, ఎస్ రమాదేవి, ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు గుడి పూజారి భాస్కర్ దాస్, ఆలయ ధర్మకర్త గంగాపూర్ నాగేశ్వరావు, కొత్తపల్లి సోమయ్య, కేసు పాక వెంకటేశ్వర్లు, పి.రాంబాయమ్మ, కే .లక్ష్మి, అరుణ, ఏ.భద్రమ్మ, జి నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 30, జనవరి 2025

# చీకట్లో చిరు దీపం సీఎం రిలీఫ్ ఫండ్

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు పులి సైదులు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** అర్హులైన నిరుపేదలు అప్పులు చేసి తమ ఆరోగ్యం కోసం అప్పులు చేసి ఖర్చు పెట్టిన వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద( సీఎం రిలీఫ్ ఫండ్) ఆర్థికంగా చీకట్లో చిరు దీపం మాదిరిగా అనారోగ్య బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని సహాయ పడటం గొప్ప విషయమని ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు అన్నారు. బుధవారం ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీకి చెందిన కడియాల సాయి భార్గవ్, జిగిట మంగయ్య మరో ముగ్గురికి మొత్తం ఐదుగురికి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పులి సైదులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు అనుకొని విధంగా ఆస్పత్రి పాలు అవుతే ఆదుకునే వారే లేరని ఇలాంటి సమయంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం చేయటం ప్రజలకు నేనున్నానని ప్రభుత్వం తెలియజేసి భరోసా కల్పించడం ప్రతి ఒక్కరికి ధైర్యాన్నిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముక్తికృష్ణ, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన రాష్ట్ర సమితి కార్యదర్శి బనాతి మోజేష్, ప్రశాంత్, గుగులోతు నాగార్జున్, తాటి బిక్షం, తాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మాజీ కౌన్సిలర్ రవి





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** గత ఐదు సంవత్సరాలుగా ఒకటో వార్డు కౌన్సిలర్‌గా సేవలందిస్తున్న తనకు తన వెన్నంటే ఉండి విశిష్ట సేవలందించిన సానిటేషన్ వర్కర్లను ఒకటో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వార రవి బుధవారం తన గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కరోనా టైంలో సైతం పారిశుద్ధ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు, జవాన్లు గ్రామంలో తడి, పొడి చెత్త ప్రతిరోజు ట్రాక్టర్లుకు వేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ గ్రామ ప్రజలను వ్యాధి బారిన పడకుండా కనిపెట్టుకుంటూ పరిశుభ్రంగా ఉంచుతూ సేవ చేశారని వారిని కొనియాడారు. వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించానని వారికి ఆతిథ్యాన్ని ఏర్పాటు చేసి ఆశీర్వాదం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించిన జిల్లా క్షయ, ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ, ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ నాయక్ బుధవారం సందర్శించారు. అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు జరుగుతున్న తీరుతెన్నులపై సిబ్బందితో సమావేశమయ్యారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు 15 రోజులు పాటు లెప్రసీ వ్యాధిపై ప్రతి గ్రామంలో ప్రజలతో, పాఠశాలల్లో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కుష్ఠు వ్యాధిపై అవగాహన సమావేశాలు నిర్వహించి అనుమానితుల్ని గుర్తించడం కోసం సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే క్షయ వ్యాధి అనుమానితుల్ని గుర్తించడం కోసం జరుగుతున్న నిక్షయ్ షివిర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని, క్షయ వ్యాధి అంతానికి ప్రజల్లో నిత్యం అవగాహన కల్పించడం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఫిబ్రవరి 10 న జరిగే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం లో 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలు లోపు వయసున్న పిల్లలందరికీ విధిగా నులిపురుగు నివారణ ట్యాబ్లెట్ లు మింగించాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం తడికలపూడిలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నాగభూషణం, వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య, సింగ్, పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న 6గురు బైండోవర్



**జూలూరు పాడు, సూర్య(మేజర్‌న్యూస్) –** ప్రోహిబిషన్,ఎక్సైజ్ జిల్లా అధికారి ఎస్ జానయ్య ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల పరిధిలో నాటుసారా అమ్మకం జరుపుతూ పట్టుబడిన 6గురు మహిళలను ఎక్సైజ్ కొత్తగూడెం సీఐ లావుడియా జయశ్రీ సూచనలతో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు జూలూరుపాడు తహశీల్దార్ స్వాతి బిందు ఎదుట హాజరుపరిచారు. నాటు సారా విక్రాయిస్తూ పట్టుబడిన వారిలో సాయిరాం తండాకు చెందిన హలావత్ పద్మ, పడమటి నరసాపురం కు చెందిన గూగులోత్ అనసూయ, కొమ్ముగూడెం కు చెందిన భూక్య విజయ, గుండెపుడి కి చెందిన భూక్యా లక్ష్మి, మాచిన పేట కు చెందిన లకావత్ జమున, అన్నారుపాడు కు చెందిన భూక్యా కమిలి లను తహశీల్దార్ ఎదుట హాజరుపరచారు. తాము మరోసారి నాటుసారా అమ్మకాలు జరుపబోమని, నాటుసారా విక్రాయిస్తూ పట్టుబడితే ఎలాంటి శిక్షనైనా అనుభవిస్తామని తహశీల్దార్‌కు తెలిపారు. ఒక్కొక్కరు రూ 2 లక్షల బాండ్ పేపర్స్ సమర్పించారు.

# జూలూరుపాడులో వారాంతపు సంత ఏర్పాటు చేయాలి

### ఎంపిడిఓకు వినతిపత్రం అందించిన తంబర్ల నరసింహారావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో వారాంతపు సంతను ఏర్పాటు చెయ్యాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ బహుజన అభ్యుదయ సేవా సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తంబర్ల నరసింహారావు మండల ఎంపిడిఓ దగ్గుల కరుణాకర్ రెడ్డి కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ జూలూరుపాడు మండల పరిధిలోని 64 గ్రామాలలో రైతుల వ్యవసాయ పనులు,మిర్చి కోతల సీజన్ ప్రారంభం కావడంతో ఇతర రాష్ట్రాల ప్రజలు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారని తెలిపారు.ఈ క్రమంలో మండల కేంద్రానికి వచ్చి నిత్యవసర వస్తువులు, సరుకులు కొనుగోలు చేస్తుంటారని, అదునుగా కొందరు వ్యాపారులు అత్యధిక ధరలకు నిత్యవసర వస్తువులను విక్రయిస్తున్నారన్నారు. అధికారులు ఈ విషయాన్నీ పరిగణంలోకి తీసుకుని మండల కేంద్రంలో వారాంతపు సంత ఏర్పాటు చెయ్యాలని కోరారు. తద్వారా వలస కూలీలకే కాకుండా,మండల ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరకు అందుతాయన్నారు. వారాంతపు సంతను ఏర్పాటు చేసి వలస కూలీలతో పాటుగా మండల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తంబర్ల నరసింహారావు తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే డీలర్లపై చర్యలు తీసుకోవాలి

### ఇండియన్ ఓవర్సీస్ యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి తేజ యాదవ్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రతినెల నిరుపేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇండియన్ ఓవర్సీస్ యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి తేజ యాదవ్ బుధవారం పత్రిక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోమంది నిరుపేదలకు అందించే రేషన్ బియ్యం కొంతమంది రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణ వస్తున్నాయన్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 1955–6 ఏ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే రేషన్ డీలర్ల నియామకాలలో అర్హత కలిగిన అభ్యర్థుల ఎంపికలో అవుకు తోకలు జరిగాయని ఆరోపించారు. సంబంధిత అధికారులు అవకతవకులపై స్పందించకపోతే ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని సాయి తేజ హెచ్చరించారు. అధికారులు రేషన్ డీలర్ల విషయంలో నియమ నిబంధనలు, అర్హతలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్యపై సుమోటు కేసు పెట్టాలి

### మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్ ) –** సుప్రీం కోర్టు తీర్పును గౌరవించని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పై సుమోటు కేసు పెట్టాలని మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్ట్ స్టాండ్ సెంటర్ జరిగిన బి.సి.సంఘం జిల్లా నాయకులతో అత్యవసర సమావేశంలో బి.సి.సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెల్లా శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయమైన యస్.సి.వర్గీకరణలో ఫిబ్రవరి 2న డా.పిడమర్తి రవి ఉస్మానియా యూనివర్సిటీ లో మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకై జరుగు విద్యార్థి యువగర్జనకు పూర్తి మద్దతుగా తెలియజేసారు.అనంతరం మోదుగు జోగారావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును, గౌరవించని మాల మహానాడు జాతీయ నాయకుడు చెన్నయ్య పై సుమోటు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. యస్.సి.వర్గీకరణ చేస్తే,ప్రభుత్వాన్ని కూల్చుతాం అనటం, ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. చెన్నయ్య వెనకాల ఎవ్వరూ మాట్లాడిస్తున్నారో సమాజానికి తెలుసునన్నారు.యస్.సి.రిజర్వేషన్ ఫలాలు 59 ఉప కులాలకు చెందకుండా,తాము ఒక్కరమే అనుభవిస్తామని చెన్నయ్య మాట్లాడటం హాస్య స్పదమని,ఇది సమాజం హర్షించదన్నారు. ఇప్పటికైనా తమరి జనాభా వాట ఎంతో తెలపాలని మాల మహానాడు జాతీయ నాయకుడు చెన్నయ్యను కోరారు . విద్యార్థి యువగర్జనకు మద్దతు తెలిపిన బి.సి.సంఘం నాయకులకు,వివిధ విద్యార్థి సంఘం నాయకులకు,పౌర సమాజానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఖాజా గౌస్ మొయినుద్దీన్‌ను సన్మానించిన పురోహితుడు హరి గోపాల్ శాస్త్రి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఢిల్లీ అసెంబ్లీ సుల్తాన్పూర్ మఁజ్ర ఏరియా ఎన్నికల కో అబ్జర్వర్ గా నియమితులైన ఎండి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రముఖ పురోహితులు హరి గోపాల్ శర్మ ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాజా గౌస్ మొయినుద్దీన్ కు ఇలాంటి అవకాశాలు రావడం సంతోషంగా ఉందని, గత ఎన్నికల్లో కష్టపడి పనిచేసినందున ఆయనకు ఈ ప్రతిఫలం దక్కిందని అన్నారు. మునుముందు ఇంకా ఎన్నో పదవులను అలంకరించాలని వారు కోరారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవ లో భాగంగా వ్యాసరచన పోటీలు

### జంతువుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమ జాలి కలిగి ఉండాలి

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** జంతు సంక్షేమ సంరక్షణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం చంద్రుగొండ మండల పశువైద్యాధికారి వేమూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పెంపుడు జంతువులు, పక్షులు, వన్య ప్రాణులు, పాడి పశువులు, మూగ జీవాలు పట్ల జాలి, కరుణ, దయ కలిగి ఉండాలన్నారు. మూగజీవులను కాపాడే ఉద్దేశ్యంతో వాటి పట్ల ప్రజల ప్రవర్తన, భాధ్యత, సంరక్షణ గురించి తెలియజేశారు. జంతు ప్రేమికులకు పెంపుడు జంతువులు వాటికి వొచ్చే వ్యాధులు వాటి వలన మనుషులకు సంక్రమించే వ్యాధులు, నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎండి వాజీద్, గోపాల మిత్రులు సిహెచ్ నరేష్, శ్రీనివాసరావు, రాము, పశు వైద్యాధికారి కార్యాలయం సిబ్బంది, జంతు ప్రేమికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల విజ్ఞప్తులను పరిశీలిస్తాం - ఆర్‌టిసి డిపో మేనేజర్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజల నుండి విజ్ఞప్తులను పరిశీలించి అనుమతి కోసం ఉన్నతాధికారులకు పంపనున్నట్లు కొత్తగూడెం ఆర్‌టిసి డిపో మేనేజర్ దేవేంద్ర గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం ఫోన్ ఇన్ ప్రోగ్రామ్ కు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు, సలహాలు తెలియజేయడం జరిగింది. అందులో ముఖ్యంగా ఇల్లందు నుండి మాణిక్యారం కు బస్సు కావాలి అని, ఇల్లందు నుండి గుండాల నుండి శెట్టుపల్లి కి బస్సు కావాలని, కొత్తగూడెం నుండి ఖమ్మం వైపు వెళ్లే పల్లెవెలుగు సర్వీస్ ను పడమటి నర్సాపురం లో హాస్టల్ దగ్గర బస్సు ఆపాలని, ఖమ్మం నుండి లేదా ఇల్లందు నుండి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ బల్లేపల్లి దగ్గర బస్సు ఆపాలని ప్రయాణికులు కోరారు.అదేవిధంగా ఖమ్మం నుండి వయా ఇల్లందు, కొత్తగూడెం మీదుగా మణుగూరు కు బస్సు కావాలని, భద్రాచలం, మణుగూరు నుండి వచ్చే కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ దగ్గర బస్సులు ఆపాలని, కొత్తగూడెం నుండి సాయంత్రం 5.30 నిమిషాల తర్వాత బస్సు ఖమ్మం కు పల్లెవెలుగు కావాలని, ఇల్లందు నుండి ఖమ్మం కు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ శాంతినగర్ దగ్గర రిక్వెస్ట్ గా ఆపాలని మొదలగునవి డిపో మేనేజర్ కి తెలియజేశారు. సమస్యలను అధికారులకు తెలియపరచి పరిశీలిస్తామని డిపో మేనేజర్ తెలియజేసారు.

## కాంట్రాక్టు కార్మికుల మహాసభను జయప్రదం చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధ రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి కోరారు. టేకులపల్లి మండలంలోని సింగరేణి కేఓసి, హైటెక్ కాలనీలో కాంట్రాక్ట్, కార్మికుల సమావేశం టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంగం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.కార్మికులు దుమ్ములో ధూళిలో పనిచేస్తున్న గాని నామమాత్రపు వేతనాలతో పని చేయించుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలు గడిచిన జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 31న పోరాటాల పురిటిగడ్డ ఇల్లందులో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర రెండవ మహాసభ ఎల్లన్న భవనంలో జరుగుతుందన్నారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, టియుసిఐ టేకులపల్లి మండలం ఏరియా నాయకులు షఫీ, సైదులు, రవి ,మంగ్య, శివయ్య, రామారావు, బాలు, వీసం, నరేష్, బాబు, నాగమణి, ఎర్రమ్మ, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### నిరు పేదలకే ప్రభుత్వ పథకాలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఆరు గ్యారంటీల్లోని 4 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాల ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ ఆ పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా తొ సంవత్సరానికి 12 వేలు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతొ భూమి లేని నిరుపేదలు జాతీయ ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పనిదినాలను పరిగణంలోకి తీసుకుని సంవత్సరానికి రూ 12 వేలు వారి ఖాతాల్లో వేయనుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అసలైన నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అధికారులు 4పథకాలకు సంబందించిన అర్హులకు మంజూరు పత్రాలను అందించారని తెలిపారు.త్వరలోనే జూలూరుపాడు మండల వ్యాప్తంగా పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై ప్రజలకు వివరిస్తామని ఆమె తెలిపారు.

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవు నూరి మధు పిలుపు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులు భాగంగా ఫిబ్రవరి 20న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇళ్లపై జరుగుతున్న అవకతవకలపై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, టేకులపల్లి మండలం బద్దుతండలో జిల్లా ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ 420 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ పరిష్కరించిన చరిత్ర రేవంత్ రెడ్డీ ప్రభుత్వానికి లేదన్నారు. అధికారంలో రావడం కోసం ఎన్నికల సమయంలో అధికారంలోకొస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇప్పటివరకు సర్వేల పేరుతో గ్రామసభల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బోగస్ ప్రకటనలు చేస్తున్నారు. తప్ప నిజంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం లేదన్నారు. ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో ఉన్న వారికే అవకాశాలు వచ్చినయనీ తప్పితే నిజమైన అర్హులకు ఇండ్లు రాలేదన్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇంతవరకూ 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పోడు భూములకు హక్కు పత్రాలు గిరిజనులకు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని వారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సీతా రామ ప్రాజెక్ట్ నీరు ను మొదటి ప్రాధాన్యత కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని వారన్నారు. మహాలక్ష్మి పథకం, కౌలు రైతుల పథకం, గృహ జ్యోతి పథకం, విద్య భరోసా కార్డు,పెన్షన్, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడం లేదని వారు అన్నారు. 6 గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాసామిక హక్కు అని చెప్పి ప్రశ్నిస్తున్న ఎంతోమంది మేధావులని విప్లవకారులను పి.డి యాక్ట్,ఉపా కేసుల పేరుతో నిర్బంధిస్తున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, జె సీతారామయ్య, సారంగపాణి, ఎండి రాసుద్దీన్, డి ప్రసాదు, కల్తి వెంకటేశ్వర్లు, అర్స్య,పొడుగు నరసింహారావు, ఆరెం నరేష్,పర్శిక రవి,మోకాళ్ళ రమేష్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, ముసలి సతీష్, ఆదిలక్ష్మి, వంకుడోత్, సరోజ, వెంకటమ్మ, కల్తి రాములమ్మ, రాపర్తి లక్ష్మి, సూర్ణపాక నాగేశ్వరరావు, ఎట్టి నరసింహ రావు,జక్కుల రాంబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఏరియా స్ట్రక్చర్డు సమావేశం

### హాజరైన యాజమాన్యం, గుర్తుంపు సంఘం సభ్యులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్ ) –** సింగరేణి ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన కార్పొరేట్ ఏరియా స్ట్రక్చర్డు సమావేశంలో యాజమాన్యం, గుర్తుంపు సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఎజెండా అంశాల పై చర్చించిన అనంతరం యాజమాన్యం సానుకూలంగా స్పందించి పరిష్కరించుటకు అంగీకరించినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎస్. రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొత్తగూడెం సింగరేణి మెయిన్ ఆస్పత్రి క్యాజువాలిటీ లో సరిపడా ఇసిజి మానిటర్లను, ప్రతి వార్డ్ లో స్టాఫ్ నర్స్ ల సౌకర్యార్థం వాష్ రూమ్ లను, ఏసీ సౌకర్యాన్ని కల్పించుటకు, సెక్యూరిటి సిబ్బందికి నాణ్యమైన యూనిఫామ్ క్లాత్, షూస్, రెయిన్ కోట్లు , త్రాగునీటి సౌకర్యం కల్పించుటకు, సెంట్రల్ వర్క్ షాప్, సెంట్రల్ ఆటో వర్క్ షాప్ , మెయిన్ ఆస్పత్రి వద్ద గల సెక్యూరిటి పోస్టులలో లైట్ లు, ఫ్యాన్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్స్ ప్లోరేశన్ డిపార్ట్మెంట్ లో నూతనంగా నిర్మించ బడిన షెడ్లలో ఫ్యాన్లు , లైట్ ల సౌకర్యం ఏర్పాటు చేయుటకు, రైటర్ బస్తి లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటి హాల్ లో కిచెన్, డైనింగ్ షెడ్ సౌకర్యం కల్పించుటకు, అదునాతన మెషినరి, సరిపడ సిబ్బందిని కల్పించుట ద్వారా ప్రింటింగ్ ప్రెస్ ను బలోపేతం చేయుటకు, మెయిన్ వర్క్ షాప్, సెంట్రల్ వర్క్ షాప్ లలో సరిపడా మెకానికల్ చార్జ్ హ్యాండ్స్, ఎలెక్ట్రికల్ చార్జ్ హ్యాండ్లను నియమించాలన్నారు. అదేవిధంగా వైద్యుల సిఫారసు తో సంబంధం లేకుండా కార్మికుల క్వార్టర్లలో వారి అవసరాన్ని బట్టి వెస్టర్న్ టాయ్లెట్ సౌకర్యం కల్పించుటకు, సివిల్ , సివిక్ పనుల మెరుగుదలకై సరిపడ సూపర్ వైజరి స్టాఫ్ ను నియమించుటకు, సింగరేణి ఆస్పత్రులలో నాణ్యమైన మందులను సరఫరా చేయుటకు, బాబు క్యాంప్, బుర్మ క్యాంప్ మెయిన్ ఆస్పత్రి ఏరియా , రైటర్ బస్తి లలోని కార్మికుల కాలనీలలో కోతుల బెడదను నివారించుటకు అంగీకరించడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, సహాయ కార్యదర్శి ఎస్. రాము యాజమాన్యం తరపున జి.ఏం. పర్సనల్ కవిత నాయుడు, జి.ఏం. (పవర్ హౌస్ అండ్ సిహెచ్‌పి) ఫిజ్రైల్, సి.ఏం.ఓ సుజాత, ఏ జి.ఏం. (ఐ ఈ డి) రవి, రెడ్డి, డి.జి.ఏం (సివిల్) రాజశేఖర్, ఏ.జి.ఏం. మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, డి.జి.ఏం. ఎక్స్ ప్లోరేశన్ రాజ్ కుమార్, డి.జి.ఏం. స్టోర్స్ రామకృష్ణ, సెక్యూరిటి ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, డి.జి.ఏం. (పర్సనల్) అజయ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మౌంట్ ఫోర్ట్ 60 వసంతాల ఉత్సవాల జరుపుకునేందుకు పూర్వ విద్యార్థులు రండి రారండి






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరం మాంట్ ఫోర్ట్ హై స్కూల్ లో జరుగు 60 వసంతాల ఉత్సవాలను ఆనంద ఉత్సాహ పూరిత కోలాహలంగా జరుపుకుందాం పూర్వ విద్యార్థులు రండి రారండి 31వ తేదీ జనవరి 20 25 ఉదయం 9 గంటలకు మన స్కూలుకు రావలసిందిగా పూర్వ విద్యార్థుల సంఘం పిలుపు మాంట్ ఫోర్ట్ గారి 352 జన్మదిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘ ఆధ్వర్యంలో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో మాతా శిశు కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ కిరణ్ సూపర్డెంట్, ఆర్ ఎమ్ ఓ డాక్టర్ రాంబాబు ప్రసంగిస్తూ పూర్వ విద్యార్థులు ఈ విధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా నేటి విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఆనాడు బోధించిన ఉపాధ్యాయుల పేరుతో ఇవ్వటం చాలా హర్షించితగ్గ విషయం అని ఈనాటికి స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థుల సంఘాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మౌంట్ ఫోర్ట్ గారి ఫోటో కు అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ పూల మాల వేసి నివాళులర్పించారు ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావ్ కోశాధికారి రమేష్ బాబు కార్యవర్గ సభ్యులు డాక్టర్ హనుమాన్ , డాక్టర్ అయ్యదేవర రాంబాబు,ప్రవీణ్, వై వి శర్మ, మానుకొండ శివకుమార్, లక్ష్మణ బాబు, భవాని ప్రసాద్, బెందడి కుమార్, పాపిట్ల ఉపేందర్, బాల శౌరి, శేఖర్ ప్రభు దాసు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. హాస్పిటల్లోని బాలింతలు, రోగులు, సహాయకులకు భోజనాలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రజల సమస్యలపై సీఆర్ఎస్, డీఆర్ఎంకు అఖిలపక్ష పార్టీల వినతి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**




మూడు రైల్వే లైన్ ట్రయల్ రన్ కై బుధవారం బోనకల్ రైల్వే స్టేషన్ కు వచ్చిన కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ మాధవి, డిఆర్ఎం భరతేష్ కుమార్ జైన్ లను బోనకల్ మండల అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందించి శాలువాలను కప్పి పూలమా లలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లారు. బోనకల్ లో శాతవాహన, ఇంటర్ సీటీ ఎక్స్ ప్రెస్ లు నిలపాలని, రైల్వే స్టేషన్లో నూతనంగా పునరుద్ధరించిన రెండవ రైల్వే ప్లాట్ ఫామ్ పై టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, బోనకల్ పాత రైల్వే గేట్ వద్ద ఆర్ఓబి నిర్మాణం చేపట్టడంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు ఇరువైపుల నుండి ట్రాక్ దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రయా ణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ లో రెండు ప్లాట్ ఫామ్ లపై బయట వైపు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గోవిందపురం ఏ గ్రామంలో రైల్వే గేటు వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా రవాణా సౌకర్యార్థం రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని (ఆర్ యుబి)తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు అధికారులు స్పందించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రైల్వే ఉన్నతాధికా రులకు అందించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ప్రజా సమస్యలను రైల్వే బోర్డు వీలైనంత త్వరగా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నేత బీపీ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు, భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్, మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, షేక్ వజీర్, ప్రముఖ వ్యాపారులు నిమ్మల రాజశేఖర్, కలవల బాబు, రంగా జనార్దన్ రావు, గోపి, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, తదితరులు ఉన్నారు.

## పోలీసులపై అసత్య ఆరోపణలు తగదు

**-ముత్తారం యువకుని కేశవ్ ఆత్మహత్య కేసు దర్యాప్తు కొనసాగుతుంది**

**-వివరాలు వెల్లడించి ముదిగొండ సిఐ మురళీ**

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్**

...25 డిసెంబర్ 2024 తేదీన రాత్రి ముత్తారం గ్రామంలో గొల్లమూడి కేశవ్ (21) S/o వీరబాబు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్ని తో ఫ్యానుకు ఉరి వేసకుని చనిపోయినట్లు 26 తేదీన ఉదయం సమాచారం తెలియడంతో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేలోపే వారి బంధువులు ఉరిని తీసివేసి మృతి దేహాన్ని కిందికి దించడం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేశవ్ మృద్దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతుడు కేశవ్ అక్క స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాము. ఫిర్యాదులో అనుమానితులుగా ఉన్న ఓ మైనర్ బాలికతో పాటు మరో ఇద్దరిని విచారించడం జరిగింది. మృతుడు కేశవ్ మొబైల్ ఫోన్ తో పాటు వారి ఫోన్లను సీజ్ చేసి సైబర్ ల్యాబ్ కు పంపి సమాచారాన్ని పరిశీలించిన విధేయతమే ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వారి ఫోన్లు వారికి అప్పగించడం జరిగింది. ఆసుపత్రిలో పోస్టుమార్టం సమయంలో మృతుడు కేశవ్ .మృతి దేహాన్ని ఫోటోలు తీయడంతో పాటు, అండర్ వీడియో టేకింగ్ తో పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. పోస్టుమార్టం రిపోర్టులో కేశవ్ ఉరివేసుకుని మరణించాడు తప్ప మృతదేహంపై ఎలాంటి ఆనవాళ్లు లేవని రిపోర్ట్ లో తేలింది. కేశవ్ మృతిచెందిన రోజు కరెంటు తీసి చంపారని కుటుంబ సభ్యులు అభియోగం చేయడంతో. కేశవ్ మృతి చెందిన రోజు రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందా లేదా అని సబ్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించగా ఆరోజు రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోలేదని తేలింది. మృతుడు కేశవ్ కేసుకు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్, పోస్టుమార్టం రిపోర్ట్ పత్రాలను సంబంధిత కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.కాని బుధవారం ఖమ్మం లో మృతుడు కేశవ్ అక్క ,తల్లి తోపాటు మరికొందరితో కలిసి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పోలీసులు ఈ కేసు విషయంలో పట్టించుకోలేదని రాత్రివేళ కరెంటు తీసివేసి తన తమ్ముడిని చంపి ఉరివేశారని అట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తమకు న్యాయం చేయలేదంటు, అసత్య ప్రచారంతో పలు ఆరోపణలు చేయడం తగదని, కేశవ్ మృతిపై ఇంకా కేసు దర్యాప్తు కొనసాగుతుంది. ముదిగొండ సిఐ మురళి ఓ ప్రకటనలో తెలిపారు.

## పెనుబల్లి తహసిల్దార్‌కి ఘన సన్మానం

**– శుభాకాంక్షలు తెలిపిన పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్య ంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు వియ్యం బంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత పెనుబల్లి మండల తహసిల్దార్ గంట ప్రతాప్ ని ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా తాసిల్దార్ గంట ప్రతాప్ అవార్డును పొందారు. కలెక్టర్ ముజ్ మ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్ రామిశెట్టి రాజశేఖర్, వీరబోయిన ప్రకాష్, బాల్దా సాంబశివరావు, బండి సత్యనారాయణ, తాసిల్దార్ గంట ప్రతాప్ ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. తహసిలద్దారుగా విలువలతో కూడిన నిజాయితీగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని... ఈ అవార్డుకి తాసిల్దార్ గంట ప్రతాప్ పూర్తిగా అర్హులని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని తహసిల్దార్ గంట ప్రతాప్ వ్యాఖ్యానించారు.

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంపటి రంగారావు మృతి



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ముఖ్య అనుచరుడు వెంపటి రంగారావు హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు రంగారావుకు ఐదు నెలల క్రితం హైదరాబాదులో ఔటర్ రింగ్ రోడ్డు మీద యాక్సిడెంట్ జరిగింది దాంతో వెంపటి రంగారావు కోమ లోకి వెళ్లిపోయారు అప్పటినుండి రంగారావు కొంచెం కొంచెం కోలుకుంటూ ఆకస్మికంగా బుధవారం నాలుగు గంటలకు హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు వెంపటి రంగారావు మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బోర్రజశేఖర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీల వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు కట్ల సంతోష్ కట్ల నాగరాజు మిట్టపల్లి రాఘవరావు తాటికొండ రాము గ్రంధి ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి శ్రీనివాసరావు మిట్టపల్లి నాగి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ మాదినేని లక్ష్మణరావు రాయపూడి వెంకటేష్ తదితరులు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన 'కర్నాటి'

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మధిర రైతు వేదిక నందు బుధవారం మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏ డి ఏ అధ్యక్షతన ఆత్మ కమిటీ డైరెక్టర్లు, బిఎఫ్ఏసీ కమిటీ సభ్యులు కర్నాటి రామకోటేశ్వర రావును ఏకగ్రీవంగా మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంల డిస్ట్రిక్ట్ ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీ కి కొప్పుల గోవింద రావు (లచ్చగూడెం), నల్లమోతు సత్యనారాయణ(రామాపురం, బోనకల్) ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా కర్నాటి రామ కోటేశ్వరరావు బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కె. సాయి దీక్షిత్, పి. వినయ్ కుమార్,ఎస్ మానస, టి. వేణు యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు టి. జిష్ణు, బి. అమృత, కె. గురుమూర్తి, టి. సింధూర్, ఎన్. నాగసాయి, ఆత్మ సిబ్బంది రమేష్(బిటిఎం), బి. కార్తిక్(ఏటీఎం) పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలి

**– ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల, రైతు –భరోస్తా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలి,–సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్.**

**–సత్తుపల్లి తాసిల్దార్ కు వినతి.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలలో నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో కోర్టు నుంచి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా జరిగింది. అనంతరం మండల తాసిల్దార్ కి వినతి పత్రి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదా




రులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులకు సంక్షేమ పథకాలను ఉత్తింపజేయటం సరైంది కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధం లేని పైరవీ కారులు జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని, గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీను అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటిరాజు నాయకులు దుంప రాఘవులు, కందిమల్ల ప్రసాద్, సున్నం కృష్ణ, రాజారావు, ఆదం సాహెబ్, భాస్కరరావు, కృష్ణ, కిషోర్ అలివేలు,దేవి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి తహసిల్దార్‌కి సన్మానం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండల తహసిల్దార్ గంట ప్రతాప్ ని వీఎం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా తాసిల్దార్ గంట ప్రతాప్ అవార్డును పొందారు. కలెక్టర్ ముజ్ మ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వియ్యం బంజర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్ లు తాసిల్దార్ గంట ప్రతాప్ ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దారుగా విలువలతో కూడిన నిజాయితీగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని... ఈ అవార్డుకి తాసిల్దార్ గంట ప్రతాప్ పూర్తిగా అర్హులని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు.

# కోట మైసమ్మ హుండీ లెక్కింపు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




దే వాదాయ ధర్మాదాయ శాఖ ఖమ్మంజిల్లా కామేపల్లిమండలం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను వెంకటేశ్వర్లు గారు పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో 29/01/25 న కార్యనిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు, సమక్షంలో విప్పుట జరిగినది. సదరు హుండీలను విప్పగా రూ: 24678 అక్షరాల ఇరవై నాలుగు వేల ఆరు వందలడెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే వచ్చినవి ఈ కార్యక్రమంలో , బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , సిబ్బంది, భక్తులు శ్రీ యం .శ్రీనివాసరావు, టీ . సత్యమయ్యగార్లు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఒకే ఊరు,ఒకే కొలువు, ఒకేసారి పదోన్నతి

**– హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి**

**– పెనుబల్లి మండలానికి చెందిన ఐదుగురు కానిస్టేబుల్స్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఒకే ఊరు, ఒకే కొలువు, ఒకేసారి పదోన్నతి పొందారు పెనుబల్లి మండలానికి చెందిన ఐదుగురు కానిస్టేబుల్స్. పోలీస్ కానిస్టేబుల్ గా వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న పెనుబల్లి మండలానికి చెందిన ఐదుగురు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. సుంకర రాంబాబు, కె చక్రధర్ రాజు, గుగ్గిల దామోదర్, బజ్జూరి దామోదర్ లు వియ్యం బంజర్ గ్రామానికి చెందినవారు కాగా తుంగ పిచ్చయ్య, రామచంద్రరావు పంచాయతీ గ్రామానికి చెందినవారు. వీరి ఐదుగురకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి లభించింది. 2000 బ్యాచ్ సుంకర రాంబాబు వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్లో, 1998 బ్యాచ్ చక్రధర్ రాజు షీ టీం ఖమ్మంలో, గుగ్గిల దామోదర్ ఖమ్మంలో ట్రాఫిక్, బజ్జూరి దామోదర్ ఖమ్మం టూ టౌన్, తుంగా పిచ్చయ్య ఖమ్మం ఉమెన్స్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ట్రైనింగ్ నిమిత్తం బుధవారం హైదరాబాదుకి ఐదుగురు కానిస్టేబుళ్లు వెళ్లారు. మండలానికి చెందిన ఐదుగురు కానిస్టేబుల్స్ ఒకేసారి పదోన్నతిగా పొందడం పట్ల పెనుబల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అంకితభావం కలిగి పై అధికారుల ఆదేశాలను నిర్వర్తిస్తూ అనేక రకాల కేసులు చేదించడంలో భాగస్వామ్యమై అధికారుల విశ్వాసాన్ని పొందారు. ఈ సందర్భంగా పలు రాజకీయ నేతలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి సిబ్బంది, ఐదుగురు కానిస్టేబుల్స్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు భద్రత మాసొత్స వాల సందర్భంగా ఓనర్లకు డ్రైవర్లకు అవగాహన సదస్సు

**–మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహన దారులు, ఓనర్లు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సులో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్,రవిచంద్ర, పాల్గొని మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు "టు వీలర్" వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని కోరారు "ఫోర్ వీలర్" వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు సీట్ బెల్ట్ వేసుకోవాలని ఇన్సూరెన్స్ కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలని కోరారు. డ్రైవర్లు మత్తుపదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోని ట్రాఫిక్ నియమాలను ను పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. రోడ్ భద్రత మహోత్సవాలను జనవరి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్, ట్రావెల్స్,అసోసియేషన్ ప్రెసిడెంట్ రేచర్ల రామారావు వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ కోశాధికారి భాష ప్రధాన కార్యదర్శులు రెడ్డి బోయిన శ్రీనివాసరావు బండారు శ్రీను రేసర్ల విశ్వనాథ్ డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలి

**–సింగరేణి మైనర్స్ ,ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పి ఓ కి వినతి పత్రం అందజేత.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణి మైనర్స్ ,ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు యాజమాన్యం కల్పించలేదని సింగరేణి పి ఓ కి వినతి పత్రాన్ని బుధవారం అందజేయడం జరిగింది . వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు..కాలనీలో సీసీ కెమెరాలు పెట్టాలి,సత్తుపల్లిలో సింగరేణి సేవా సమితి సపరేటుగా ఒక హాల్ తయారు చేయాలి దానిలో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి, కాలనీ డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా సరిచేయాలి ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల



నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , వాకింగ్ ట్రాక్ , కాలనీ కార్మిక వాడలలో లైటింగ్ , కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ , పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వై ఆంజనేయులు, పిట్ సెక్రటరీ ఓరుగంటి , శ్రీనివాసరావు, ఎండి అస్గర్ ఖాన్, ఎండి నసీంఖాన్ పాల్గొన్నారు.

సూర్య
గురువారం 30 జనవరి 2025

# గద్దర్ పై బండి సంజయ్ చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలి

## – కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయిరాజా డిమాండ్




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–**
ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని (కెవిపిఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయి రాజా డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా వాగ్గేకారుడుగా అంబేద్కర్ వాదిగా గద్దర్ పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్మికులు, కష్టజీవులు, విద్యార్థులు, దోపిడీ శక్తులు, కార్పొరేట్ శక్తులకు, వ్యతిరేకంగా పాటలని పాడి వారికి అండగా ఉండి చరిత్రలో నిలిచారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకపోయిన వ్యక్తిగా చరిత్రలో మిగిలిపోయారని, అలాంటి వ్యక్తికి అవార్డులు ఇవ్వకపోగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపి పార్టీ ఆ అవార్డులను బిజెపి తొత్తులుగా వ్యవహరిస్తున్న వారికి, భజన పరులకు మాత్రమే ఇస్తుందన్నారు. త్వరలో యూనివర్సల్ పర్సన్ అయిన గద్దర్ పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వబోతున్నారన్నారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనకకు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

# వేల గొంతులు..లక్ష డప్పులు సభ విజయవంతం చేయండి-ఎంజేఎఫ్





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–**
ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న లక్ష డప్పులు..వేల గొంతుకాలు .. సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు. బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రాన్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు, కనుకు మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని, గ్రామాల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు. మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ వాసాల సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్, ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్, తాంద్ర రాజ్ కుమార్, మురళి, సురేందర్, కొప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన ట్రాఫిక్ పోలీసులు









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ప్రజలలో చైతన్యం నింపిన ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులను ట్రాఫిక్ ఏసీపీలు శ్రీనివాసులు అభినందించారు. నెహ్రూ యువ కేంద్రం, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలో ఉత్సాహంగా వారం రోజుల పాటు అవగాహన కల్పించిన విద్యార్థులకు ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చెసిన కార్యక్రమంలో ప్రశంస పత్రాలు అందజేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, అలాగే మద్యం తాగి వాహనం నడపరాదని, ఫోర్ వీలర్స్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, ఎవరికైనా ఆక్సిడెంట్ అయిన వెంటనే అక్కడ ఉన్న వారు గాయపడిన వారిని హాస్పిటల్ కి పంపించి చికిత్స చేయించవలెనని పోలీసులకు లేదా 108కు సమాచారం ఇవ్వాలని అన్నారు. వేగం ను తగ్గించుకో వాలని, ఆటో లో ఎక్కువ మంది ప్యాసింజర్ లో నింపుకోకూడదని, రాత్రి వేళలో నిద్ర వచ్చినట్లయితే పార్కింగ్ ఏరియా లో వాహ్నాన్ని పెట్టి నిద్రపోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, MVI వెంకట రమణ, AMVI స్వర్ణలత, ఎస్సై రవి, నెహ్రూ యువ కేం ద్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్, కాలేజ్ ప్రిన్సిపల్ డా,,పద్మావతి, ఎన్ ఎస్ ఎస్ పీఓలు రామకుమార స్వామి, శ్యామలదేవి, షారుఖ్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మడత





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**
పట్టణంలోని ఆరో వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తోట లలిత శారద భర్త కొద్ది రోజుల క్రితం అనారోగ్యముతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఏక్తా హౌస్ టీం సభ్యులు బుధవారం పరామర్శించారు. అదేవిధంగా పట్టణంలోని 4వ వార్డులో ఇటీవలే లోన్ వేధింపులకు మృతి చెందిన సంతోష్ లోద్ ( చిడ్డా ) చిత్రపటానికి పూలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 17వ వార్డుకు చెందిన బాలసాని సుభాష్ గౌడ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.వారి చిత్రపటానికి పూలువేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి అధికారుల నుండి ప్రశం సా పత్రం, రూ 25, వేలు అందుకున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై సిహెచ్ చంద్ర శేఖర్ ను బుధవారం జూలూరు పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు పోలీస్ స్టేషన్లో ఆయనను వేరువేరుగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం పురస్కరి ంచుకొని గత సంవత్సరం సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారన్నారు. ఆయన మరెన్నో అవార్డులు, రివార్డులు అందుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు దోసపాటి రాంబాబు, చల్ల పుల్లయ్య, కటారి రాజబాబు, కల్లోజు నరసింహ, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలిక ఉసతి గృహం తనిఖీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–**
మండలపరిధిలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన బుధవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వసతి గృహంలోని బాలికలకు నాణ్యమైన భోజనం తయారు చేయాలని, మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి మెనూ అమలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ బాలికల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉన్నారు.

# హలో మాదిగ.... చలో కల్లూరు...

**-మాదిగల సాంస్కృతిక ర్యాలీకి తరలిరండి**

**-ఎమ్మార్పీఎస్ నాయకులు**

**కల్లూరు జనవరి29(సూర్య న్యూస్):**



నేడు ఎమ్మార్పీఎస్ కల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన మాదిగల సాంస్కృతిక ర్యాలీకి మండలంలో ఉన్న ప్రతి మాదిగ యువకుడు సంకన డప్పుతో నేటి సాయంత్రం 4 గంటలకు కల్లూరు పట్టణానికి చేరుకోవాలని కల్లూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. బుధవారం కల్లూరు శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలనే డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 న తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అందుకు సంఘీభావంగా కల్లూరు పట్టణంలో మాదిగల సాంస్కృతిక ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గడిచిన 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల్లో ఉన్నటువంటి 57 ఉప కులాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని ఉద్యమం చేస్తున్న సంగతి యావత్ సమాజానికి తెలుసు అన్నారు.. కల్లూరు లో జరిగే మాదిగల సాంస్కృతిక ర్యాలీకి పలు రాజకీయ పార్టీల నేతలు, పలు కుల సంఘాల నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం శాంతినగర్ ఎమ్మార్పీఎస్ కమిటీకి నాలుగు వేల విలువగల డప్పులు కీ. శే. యంగల లాలయ్య కోటమ్మ మెమోరియల్ తరుపున వారి కుటుంబ సభ్యులు కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కొండూరు కిరణ్ కుమార్, ఖమ్మంపాటి నాగేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, ఖమ్మంపాటి బాబురావు, మతిపోగు రాము,సంగేపు రామక్రిష్ణ, ఆదురీ కిరణ్ కుమార్, యంగల సురేష్, ఖమ్మంపాటి రమేష్, మోదుగు రమేష్, కనకపూడి జయరాజు, మల్లాది బసవయ్య, ఖమ్మంపాటి అప్పారావు, కిన్నెర యాకోబు, యంగల రాము,వేల్పుల వరదయ్య, రావూరి శ్రీను, రావూరి యోహాను, చెరుకుపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు....

# "మిర్చి రైతుకు "ధర పోటు"

**-క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు కనీస ధర నిర్ణయం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి**

**- జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



రాష్ట్రంలో మిర్చి సాగు చేస్తున్న రైతులకు ధర లేక భవిష్యత్తులో ధర పై ఆశ లేకపోవడం తో తక్కువ ధరకు అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు కనీస ధర నిర్ణయం చేసి నా ఫేడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో లాలా పురం లో రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతులు కనీస ధర క్వింటాలుకు ఇరవై వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నాఫేడ్, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు చేయాలి అని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేస్తున్న రైతులకు తామర పురుగు తెగుళ్లు తీవ్ర నష్టం చేస్తుంటే మరొకవైపున సగానికి పైగా తగ్గిన మిర్చి ధర రైతులను ఆత్మహత్యల వైపు నెడుతుందన్నారు 2023 జనవరి సీజన్లో 25 వేల రూపాయల ధర పలికిన మిర్చి 2024 జనవరిలో 19వేలకు 2025 జనవరిలో 12 13 వేల రూపాయలకు తగ్గిపోయి సగం ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో 4,50,000 ఎకరాల విస్తీర్ణం నుంచి 234,000 ఎకరాలకు విస్తీర్ణం పడిపోయి అందులో 40 శాతం పంట తెగుళ్లతో దెబ్బతినున్న 60 శాతం పంట విస్తీర్ణం లో దిగుబడి వచ్చిన కనీస ధర లభించక రైతుల లక్షల రూపాయలు రూపాయలు నష్టపోతున్నారని ఎకరానికి య25 నుంచి 30 కింటాలు వచ్చే దిగుబడి నేడు 15 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిన అంతర్జాతీయ ఎగుమతి లేదు అనే పేరుతో గత రెండు సంవత్సరాల నుంచి పడిన పంట కోల్డ్ స్టోరేజ్ లో ములుగుతుందని మిర్చి రైతుల ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ సంస్థల ద్వారా క్వింటాల్ 20000 రూపాయలు కనీస ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, మిర్చి సాగు వలన ప్రతి క్వింటాళ్ల కు 4000 వేల రూపాయలు వ్యవసాయ కూలీలు కు లబ్ధి పొందేందుకు అవకాశం ఉందని అన్నారు, మిర్చి పంట సాగు లోనే అధిక వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పోందుంతు ఉన్నారు అని అన్నారు, ఎరువులు పురుగు మందులుఎక్కువగా వినియోగం చేయడం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి రూపం లో అధిక ఆదాయం పోందుతు ఉన్నాయి అని , మిర్చి రైతులను ఆదుకోవాలిస్సిన భాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దే ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వైరా పట్టణ నాయకులు సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ, మండవ బ్రహ్మేశ్వర రావు, రాచ్చబంట్టి బద్రిన్న,రాందాసు, ఇమ్మడి గోపాలరావు, బాబు, మిర్చి రైతులు పాల్గొన్నారు.

# మోటమర్రి వాసికి డాక్టరేట్ ప్రధానం

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన సంగెపు వెంకటేశ్వరరావు హైదరాబాద్ జె ఎన్ టి యు యూనివర్సిటీలో రసాయన శాస్త్రంలో పిహెచ్ డి పూర్తి చేసారు. అయన "సోనోకెమి కల్ సింతేసిస్ అండ్ బయాలజికల్ అస్సయ్ అఫ్ సంనోవెల్ ఇండాజోలు , పైరాజోలు , క్వినాజోలునోనే అండ్ ఐసొక్వినోలినోనే డేరివటివ్స్ " అన్న అంశం పైన డా. రమాదేవి, డా. కీర్తి కుమార్ జైన్ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. ఈ పరి శోధన విజయవంతం కావడంతో విశ్వవి ద్యాలయం ఆయనకు డాక్టరేట్ పట్టాను ఇవ్వటం జరిగిందని తెలిపారు . జె ఎన్ టి యు నుండి పి హెచ్ డి ద్వారా డాక్టరేట్ అవార్డును పొందడం చాలా ఆనందంగా ఉందని వెంకటేశ్వర రావు తెలిపారు. తనను ప్రోత్సహించిన బంధువులు, మిత్రులు, గ్రామస్థులు, గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మోటమర్రి- బోనకల్ మూడో రైల్వే లైన్ ట్రయల్ రన్ ప్రారంభం

**- రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన సీఆర్ఎస్ కమిషనర్, డిఆర్ఎం లు**

**-మొక్కలు నాటిన రైల్వే ఉన్నతాధికారులు**

**- బోనకల్ లో పలు రైళ్లను నిలుపుదలకు వినతులు**

**- గోవిందాపురం-ఎ గ్రామంలో ఆర్ యు బి నిర్మించాలని వినతి**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





మోటమర్రి నుండి ఖమ్మం వరకు మూడో రైల్వే పనులు పూర్తవడంతో బుధవారం కమిషనర్ అఫ్ రైల్వే సేఫ్టీ మాధవి, డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్, రైల్వే ఉన్నతాధికారులు బోనకల్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. మోటమర్రి నుండి బోనకల్ వరకు మూడో రైల్వే లైన్ పనులు పూర్తి కావడంతో స్థానిక రైల్వే స్టేషన్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సిఆర్ఎస్ మాధవి, డిఆర్ఎం భరతేష్ కుమార్ జైన్ తో కలిసి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పునరుద్ధరణ పనులను వారు పరిశీలించారు. స్టేషన్ లోని ఎగువ దిగువ ప్లాట్ పామ్ లను రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం సిగ్నలింగ్ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన పార్కులో మొక్కలు నాటారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన మోటార్ ట్రాలీలపై మూడవ రైల్వే లైన్ మార్గాన్ని తనిఖీలు నిర్వహిస్తూ మోటమర్రి జంక్షన్ కు చేరుకున్నారు. అక్కడ సిగ్నల్ వ్యవస్థను పరిశీలించి తిరిగి మోటమర్రి నుంచి బోనకల్ వరకు స్పీడ్ టెస్ట్ ద్వారా ట్రయల్ రన్ చేస్తూ బోనకల్ కు చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక రైలులో బోనకల్ నుండి సికింద్రాబాద్ కు తిరుగు ప్రయాణమయ్యారు. మూడో రైల్వే లైన్ ట్రయల్ రన్ కు రైల్వే ఉన్నతాధికారులు వస్తున్న సమాచారం తెలియడంతో ప్రజలు పెద్ద ఎత్తున బోనకల్, మోటమర్రి రైల్వే స్టేషన్లకు చేరుకొని పలు సమస్యలపై వినతి పత్రాలను రైల్వే ఉన్నత అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి ఆర్ ఎస్ జి శ్రీనివాసరావు, సి ఎస్ టి ఈ ఆర్కే గుదేశ్వర్, సీఈ సునీల్ కుమార్ వర్మ, సిఏఓ సత్య ప్రకాష్, సీఈఈ సిపెచ్ సురంజన్ రెడ్డి తదితర రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్‌గా కర్నాటి రామకోటేశ్వర రావు ఏకగ్రీవ ఎన్నిక





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఆత్మ కమిటీ చైర్మన్గా కర్నాటి రామకోటేశ్వరరావు ను ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మధిర రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మకమిటీ ఎన్నికల సమావేశంలో కర్నాటి కోటేశ్వరరావు డైరెక్టర్లు అందరూ కలిసి ఏకగ్రీవంగా చైర్మన్గా ఎన్నుకున్నారు. తదుపరి కర్నాటి కోటేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీ కి కొప్పుల గోవింద రావు గారు(లచ్చగూడెం), నల్లమోతు సత్య నారాయణ(రామాపురం, బోనకల్) ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కె. సాయి దీక్షిత్, పి. వినయ్ కుమార్,ఎస్ మానస, టి. వేణు యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు టి. జిష్ణు, బి. అమృత, కె. గురుమూర్తి, టి. సింధూర్, ఎన్. నాగసాయి, ఆత్మ సిబ్బంది రమేష్(బిటిఎం), బి. కార్తిక్(ఏటీఎం) పాల్గొన్నారు.

# రాజకీయ జ్ఞాని ఎమ్మెల్యే రాగమయి

**– అనధిగా మట్టా కుటుంబం రాజకీయ కుటుంబం**

**–మేమంతా ఒక్కటే..కాంగ్రెస్ కుటుంబం**

**–గ్రూపులు అనేది గిట్టని వారి కుట్ర**

**– కాంగ్రెస్ జెండా.. కాంగ్రెస్ అజెండా..**

**– వైద్య వృత్తిని పక్కనపెట్టి ప్రజాసేవకే అంకితం**










**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వైద్య వృత్తిని పక్కనపెట్టి 24 గంటలు ప్రజాసేవకే అంకితమై నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజల కోసం డాక్టర్ మట్ట దంపతులు అహర్నిశలు పాటుపడుతున్నారని పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో టేకులపల్లి గ్రామంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను చూసి ఓర్వలేక సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి కి ప్రజల్లో పెరిగి ఆదరణ చూసి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మట్టా కుటుంబం అనాదిగా రాజకీయ కుటుంబం అని స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసి డాక్టర్లుగా పేదలకు అనేక రకాలుగా సేవలను అందిస్తున్న నియోజకవర్గ ప్రజలకు తెలియంది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబంగా కాంగ్రెస్ జెండా కిందే పని చేస్తున్నామని కాంగ్రెస్లో గ్రూపులు అనేది గిట్టని మాటగా అభివర్ణించారు. గ్రూపుఅనేది పత్రికలో వచ్చిన పెనిమిటి పెత్తనం అనే కథనం పూర్తిగా నిరాధారమని మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండించారు. పత్రికలు వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. అధికార ప్రతినిధి పొట్లపల్లి మాట్లాడుతూ... ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ దయానంద్ లపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక ప్రతిపక్ష నాయకులు కొన్ని పత్రికల్లో తప్పుడు రాతలు రాయిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రాష్ట్ర ఎమ్మెల్యేలలో టాప్ టెన్ ఎమ్మెల్యేల జాబితాలో ఉన్నారని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 24 గంటలు పనిచేస్తున్న ఎమ్మెల్యే పై దుష్ప్రచారం విచారకరమని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తరపున సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయిపై ఒక పత్రికలో వచ్చిన కథనాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ అన్నారు. ప్రతిపక్షాలు, పత్రికలు అధికార పార్టీ నాయకులపై మంచి విమర్శలు, సలహాలు, సూచనలు ఇవ్వాలే కానీ నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను నేరుగా ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు హితవు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ లపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలని తిప్పికొడుతూ పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, చీకటి చిన్న నరసింహారావు, గూడూరు మాధవరెడ్డి, మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, నిరంజన్, దొంతు మాధవరావు, వేముల కృష్ణారావు, భుఖ్య ప్రసాద్, వీరబోయిన ప్రకాష్, చిలక బత్తుల చెన్నారావు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి

**–మహిళా ట్రైనర్స్ కు సర్టిఫికెట్ల అందజేత**

**–కార్యక్రమానికి హాజరైన ఖమ్మం నోడల్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ విజయభాస్కర్ రెడ్డి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





లేబర్ డిపార్ట్మెంట్ మరియు ఎన్ఏసి (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ )వారి ఆధ్వర్యంలో మధిర లాబర్ ఆఫీసులో సుమారు మూడు నెలలు పాటు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ముగించుకొన్న 32 మంది మహిళకు ఖమ్మం మోడల్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ గారైన విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రైనింగ్ కంప్లీట్ చేసిన అభ్యర్థుల సర్టిఫికెట్స్ జారీ చేశారు.ఈ కార్యక్రమానికి మధిర లేబర్ ఆఫీసర్ చందర్ మరియు ఎన్ఏసి అసిస్టెంట్ డైరెక్టర్ కె .వెంకటరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా డీసీఎల్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ లేబర్ కార్డు ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేసారు. అంతేకాకుండా లేబర్ కార్డు కలిగిన వారు పెన్షన్ పొందడం గురించి వివరించారు. రాబోయే రోజుల్లో మధిర లో మరిన్ని గొప్ప కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు ఆనంద్ హాజరయ్యారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు.....

**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**



మధిర రైతు వేదిక నందు సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ అధ్యక్షతన మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ లుగా చింతకాని మండలానికి చెందిన పలువురు నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆత్మ కమిటీ డిస్టిక్ ఫార్మర్స్ అడ్వైసరీ గా మరియు డైరెక్టర్లుగా కొప్పుల గోవిందరావు,తూము కోటేశ్వరావు సభ్యులుగా కూరపాటి తిరిష తోటకూరి ప్రగతి సట్టు వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి కృతజ్ఞతలు తెలిపారు.

## వైరాలో "మేజిస్ట్రేట్ కోర్టు" ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టు జడ్జికి వినతిపత్రం అందజేత

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**



వైరా,కొణిజర్ల,తల్లాడ,ఏన్కూర్, చింతకాని మండలాల ప్రజలు ప్రస్తుతం కోర్టు కేసుల నిమిత్తం మధిర, సత్తుపల్లి, లేదా ఖమ్మం వెళ్ళవలసి వస్తుంది. బలహీన వర్గాలు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్లకు న్యాయం పొందడంలో ఆర్థిక పరంగా రవాణా పరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వైరా నియోజకవర్గ కేంద్రం అయిన వైరాలో మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని కోర్టులు లేకపోవడం వలన కాక్షిదారులు,న్యాయవాదులు ఇబ్బందులు పడవలసిన వస్తుందని, కోర్టు విచారణలకు హాజరు కావడం చాలా కష్టంగా మారిందని అందువలన వైరామండల కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. 2009లో వైరా నియోజకవర్గంగా మారినప్పటికీ వైరా నుండి దాదాపు 35–45 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిరలో కోర్టుకు లేదా సత్తుపల్లి కోర్టుకి వెళ్ళాల్సి వస్తుందని అదే వైరాలో కోర్టు ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరాలో మేజిస్ట్రేట్ కోర్టు సముదాయం ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ ఖమ్మం జిల్లా కోర్టు రెండవ సీనియర్ సివిల్ కోర్టు ప్రారంభం కోసం విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జడ్జి ఖమ్మం జిల్లా పోర్టు పోలియో అడ్మినిస్ట్రేటివ్ జడ్జి శ్రీమతి సాయి సుధగారికి వినతి పత్రాన్ని సమర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ నేరెళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ చింతనిప్పు వెంకట్, పలువురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వైరా ప్రాంతానికి చెందిన న్యాయవాదులు శ్రీసంపసాల వరదరాజు, శ్రీబండారు నరేష్ బాబు, శ్రీలగడపాటి కృష్ణమోహన్, శ్రీలగడపాటి నెహ్రూ, శ్రీచెరుకూరి సుబ్రమణ్యం,ఇజ్జగాని శ్రీనివాసరావు,కుమారి ఫణిహారం లిఖిత తదితర ప్రముఖ న్యాయవాదులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# సమాజంలోని సమస్త వర్గాల ప్రజల కోసం నిర్వహించిన పోరాటాల ఫలితంగానే నేడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

-వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెర్పీ జాతీయ నాయకులు

ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

రతదేశ చరిత్రలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ జాబితాలోని 59 కులాల ప్రయోజనాల కోసమే కాక సమాజంలోని సబ్బండ వర్గాల ప్రజల కోసం నిర్వహించిన పోరాటాల ఫలితం గానే నేడు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డును మందకృష్ణ మాదిగ కు ప్రకటించటం జరిగిందని ఎంఎస్పి జాతీయ నాయకులు ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు భారతీయ కుల సమాజంలో ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ పలాలను ఎస్సీ జాబితాలోని 59 కులాలకు ఉమ్మడిగా పెట్టటం వల్ల మిగతా కింది కులాల వాళ్ళు ఆ ప్రయోజనాలను పొందలేని పరిస్థితుల్లో ఎస్సీ జాబితాలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక సమ న్యాయం జరగాలని ప్రధాన డిమాండ్తో 94లో జులై 7వ తేదీన ప్రకాశం జిల్లా ఈదుముడు గ్రామంలో మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశ చరిత్రలోనే మూడు దశాబ్దాలుగా అనేక పోరాటాలు నిర్వహించి చట్టాన్ని సాధించేవరకు భారత దేశ అత్యున్నత న్యాయస్థానం ద్వారా ఎస్సీ రిజర్వేషన్ అమలు రాష్ట్ర ప్రభుత్వాలు బేశరత్తుగా చేసుకోవచ్చుని సుప్రీంకోర్టు జడ్జి చంద్రసూడు గారు ప్రకటించటం జరిగిందని ఏడుగురు జడ్జీల ధర్మాసనములో ఆరుగురు జడ్జీలు ఏకపక్షంగా వర్గీకరణ న్యాయమైన డిమాండ్ సాధన అని స్పష్టంగా తీర్పునివ్వడం జరిగిందని అంతేకాకుండా సమాజంలోని సబ్బండ వర్గాల కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చిన్న పిల్లల గుండె ఆపరేషన్ల కోసం మొదలుపెట్టిన ఉద్యమం ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విజయం సాధించి నేడు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డును పొందే విధంగా ఉద్యమ అధినేత ఉద్యమాన్ని నిర్వహించి సాధించటం జరిగిందని అదేవిధంగా వృద్ధుల వింతల పెన్షన్ సాధన వికలాంగులకు పెన్షన్ సాధన బియ్యం కోట పెంపు సాధన ఆనాడు ప్రియాంక రెడ్డి అత్యాచారానికి గురై అత్యకావించబడ్డ సందర్భంలో అగ్రకులాల ఆడపిల్లలు చనిపోతే ఒక న్యాయం అణగారిన కులాల ఆడబిడ్డలు చనిపోతే మరొక న్యాయమా అని మందకృష్ణ మాదిగ నిర్వహించిన పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి ఎవరు మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించి హత్యలు అత్యాచారాలకు పాల్పడిన ప్రతి వారిపైన శిక్షలు విధించి సరైన న్యాయం జరిగే విధంగా మహిళలకు చట్టాలు రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందని అదే విధంగా సమాజంలో ఏ వర్గం ప్రజలకు ఆపద వచ్చిన



అన్యాయం జరిగిన ఆనాడు మాదిగ డప్పు కొట్టి చెప్పు కుట్టి సమాజానికి ఏ విధంగా సేవ చేసినాడు ఈనాడు సబ్బండ వర్గాల ప్రజలకు మందకృష్ణ మాదిగ రూపంలో ఉద్యమాలు నిర్వహించి సమాజంలోని సమస్త వర్గాల ప్రజలకు సమ న్యాయం సామాజిక న్యాయం సాధించి పెట్టడం జరిగిందని తెలియజేసినారు ఖమ్మం రూరల్ మండలం గుడిమల్ల గ్రామంలో నేడు ఎమ్మార్పీఎస్ గ్రామ మహాసభ ను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ సభలో ఉద్యమ అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు ను పురస్కరించుకొని గ్రామంలో సంబరాలు జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా గ్రామంలో యువతీ యువకులు ఆనందోత్సాహాలతో బాణాసంచాను భారీ స్థాయిలో పేల్చి వారి ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది ఈ సందర్భంగా కేక్కు కట్ చేసి అందరికీ పంచటం జరిగినది ఈ గ్రామ సభలో ఆనందరావు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరితగతిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని కోరుతూ లక్షలాది డబ్బులతో వేలాది గొంతులతో మాదిగల మండే గుండె చప్పులను ఈ ప్రపంచానికి చాటే విధంగా హైదరాబాదులోని అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమయ్యే ఈ లాంగ్ మార్చ్ ర్యాలీ ప్రదర్శనను లక్షలాదిగా మాదిగ డప్పు కళాకారులు కవులు సబ్బండ వర్గాల్లోనే కవులు కళాకారులు పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు ఫిబ్రవరి 7వ తేదీన జరిగే ఈ సాంస్కృతిక మహా విప్లవం వరల్డ్ రికార్డ్ ను సృష్టించటం ఖాయమని స్పష్టం చేసినారు ఈ గ్రామ సభలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామాంజి రాష్ట్ర కళామండలి కళాకారులు నూక పొంగు వెంకయ్య మాదిగ లాయర్ ముక్తేశ్వరావు మాదిగ పోస్ట్ ప్రకాష్ మాదిగ ప్రేమ్ కుమార్ మాదిగ అపరంజి మాదిగ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు మాదిగ జమ్ములమడుగు దాస్ మహా రాజు మాదిగ చెరుకుపల్లి బాబు మాదిగ చేకూరి చైతన్య మాదిగ చెరుకుపల్లి నాగేశ్వరావు మాదిగ వెంకన్న మాదిగ గ్రామ మాదిగ పెద్దలు మాదిగ యువకులు మాదిగ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గ్రామ మహాసభను విజయవంతం చేసినారు.

# డిపిఓ ఆశాలత..ఆకస్మిక తనిఖీ

-పిండిప్రోలు గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన.

- గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి.

-పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన డిపిఓ.

-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు న్యాన్యమైన భోజనం అందించాలి.

-మధ్యాహ్న భోజన పథకంలో నిర్లక్ష్యం వహించవద్దు.

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామపంచాయతీ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆమె గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామ ంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు దోమల నివారణకు చేపడుతున్న చర్యలు వంటివి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిరోజు గ్రామాలలో చెత్త సేకరణ జరగాలని వార్డుల వారిగా బ్లీచింగ్ పౌడర్స్ చల్లించాలని, కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని పంచాయతీ కార్యదర్శి కి చెప్పారు. అనంతరం ఆమె ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహించొద్దని, నాణ్యతతో విద్యార్థులకు సరిపోను భోజనం అందించాలని ప్రధానో పాధ్యాయులు,మధ్యాహ్న భోజన కార్మికులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ ఎంతవరకు అయిందని పాఠాలు అర్థం అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ పి సూర్యనారాయణ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పంచాయతీ కార్యదర్శి టి. రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి....

చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా.....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:



సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగులు మీరా తెలిపారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ఇతర సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం పెను ప్రమాదం అని అన్నారు. బ్యాంకు ఖాతా కు సంబంధించిన ఓటీపీలు పిన్ నెంబర్లు ఎవరికి తెలపకూడదు అని అన్నారు. సైబర్ నేరగాళ్లు పంపే లింకులపై క్లిక్ చేసి బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును పోగొట్టుకోకూడదని మెసేజ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# గోశాలకు సామాగ్రి

వైరాసూర్యమేజర్ న్యూస్:





వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతల పూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నాడువైరా శాస్త్ర నగర్ వేద పాఠశాల నందు గోశాలకు డాక్టర్ పెంట్యాల భాస్కరరావు మనవుడు దేవబత్తిని కృష్ణ చైతన్య లావణ్య దంపతుల కుమారుడు అద్విక్ పుట్టినరోజు పురస్కరించుకొని గోశాలు కావలసిన సామాగ్రిని అందించారు మధ్యాహ్నం 12 గంటలకు గొల్లపూడి వృద్ధాశ్రమంలో సింగ్ నాగేశ్వరరావు నాగమణి దంపతుల మనవడు సింగ్ చంద్రహాస్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రెటరీ అబ్బూరి రమేష్ మీల్స్ ఆన్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు సీత కన్యదారి అనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం (సూర్య బ్యూరో):



పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు మేరకు ఖమ్మం రూరల్ మండల లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. మొత్తం 70మంది లబ్ధిదారులకు రూ. 26లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కోటి రమణ, పీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంతులు నాయక్, చిన్న కృష్ణారావు, వంగూరి రవి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరా రెడ్డి, కేతినేని వేణు, అజ్మీర అశోక్ నాయక్, వీరెల్లి అప్పారావు, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, రంజిత్ నాయక్, తోట వీరభద్రం, కుర్మారావు, గుడిచుట్టు వెంకన్న, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, వీర్ల వెంకటేష్, తోట చిన్న వెంకటరెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, యాకుబ్, ప్రద్యుమ్న చారి, గునిగంటి సురేష్, బాణోతు రాములు, మలాది మల్లయ్య, కురి హుస్సేన్, సత్తి యాకయ్య, గోపి, వీరబాబు, రానేరు మురళి, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్, ఉపేందర్, బాణోతు పాపా నాయక్, డీవీఆర్ బాబు, కాటయ్య, మోసిన్, సైదులు, ఇబ్రహీం, నూకరపు వెంకటేశ్వర్లు, గుడవర్తి సురేష్, వెంకన్న, చందా, మాలోతు భోజ్యా నాయక్, లింగా శ్రీనివాస్, వెంకట్రావ్, హరి, కోట వెంకటేశ్వర్లు, వినోద్, యర్రం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 30, జనవరి 2025

# దీప్తి వర్షితను అభినందించిన జిల్లా ప్రధాన జడ్జి పి వసంత్

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), తెలంగాణా ఎస్ సిఈఆర్ టీ సంయుక్తంగా ఇటీవల భద్రాద్రి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీషు ఒలింపియాడ్, వక్తృత్వ పోటీలలో బాబూ క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దీప్తి వర్షిత వక్తృత్వ పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో విజేత గా నిలిచారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా ప్రధాన జడ్జి పి వసంత్ విద్యార్థినిని బుధవారం జిల్లా కోర్టు లోని తన ఛాంబర్ లో అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలులో ఈ నెల 31న పాల్గొనబోతున్న దీప్తి రాష్ట్రా స్థాయి లో కూడా ప్రతిభ సాధించాలని, జిల్లా పేరును, చదువుతున్న పాఠశాల పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జీలు జి భానుమతి , బి



రామారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్య నారాయణ,అడ్వకేట్ రాజమల్లులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ, ఇంగ్లీషు టీచర్ షేక్ దస్తగిరి , చందర్ రావు, జాన్ విక్టర్ లు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**గుండాల సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. దీనిలో భాగంగా సాయన పల్లి పంచాయతీ పరిధిలోని చిన్న వెంకటాపురం, జిన్నెల గుంపు,



భీముని పల్లి, సాయనపల్లి, గుండాల మండల కేంద్రం తోపాటు, జగ్గాయిగూడెం గూడెం లో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, సాయనపల్లి మాజీ ఎంపీటీసీ కల్తి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఖదీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దారా అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలో బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి విస్తృతంగా పర్యటించారు. జడలచింత గ్రామంలో గంధం బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలిసిన వెంకటరెడ్డి బిక్షమయ్య నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాపకొల్లు గ్రామానికి చెందిన ధరావత్ గాంధీ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, నర్వినేని పుల్లారావు, పాపకొల్లు ఎల్ వి రెడ్డి యువసేన కాంగ్రెస్ నాయకులు భూక్య అమ్మునాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ రాథోడ్, మాడుగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంతెన వసంతరావు పిలుపునిచ్చారు. బుధవారం



మండల కేంద్రంలో కార్యక్రమ విజయవంతంకై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేపట్టి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. ఫిబ్రవరి 7వ తారీకు హైదరాబాదులో జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామం నుండి మాదిగ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల నాగేష్, నాయకులు కొండ్రు లక్ష్మీనారాయణ, కొప్పుల బాబు, ముత్తయ్య, కన్నయ్య, సమ్మయ్య, లాలయ్య, నవీన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై యాష్ లారీని అమ్మడానికి ప్రయత్నించిన వ్యక్తులకు జైలు శిక్ష

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –** ఫ్లై యాష్ లారీని అమ్మడానికి ప్రయత్నించిన వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. సుచరిత బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... మణుగూరు సుందరయ్య నగర్ కు చెందిన ముల్లంగి శ్రీనివాసరెడ్డి ట్రాన్స్పోర్ట్ బిజినెస్ చేస్తుండగా ఆరు లారీలు ఉన్నాయని, ఏపీ– 20 –టీబీ–0455 మహేంద్ర నవే స్టాల్ )ఆష్ ట్యాంకరు, 6 నెలలనుండి పని చేస్తున్న తన డ్రైవర్ అయిన ఈసం వీరస్వామి కి ఇచ్చి 2015–5–26 న పాల్వంచ నుండి ఆష్ లోడు చేసుకొని గుంటూరు జిల్లా రెంటచింతల దగ్గర చెట్టిపాలెం లో గల పరాశక్తి సిమెంట్ కంపెనీకి ఆష్ ను 2015 మే 27 న అన్లోడ్ చేసిన తర్వాత తిరుగు ప్రయాణంలో చిల్లకల్లులో ఇద్దరు ప్యాసింజర్లను ఎక్కించుకున్నాడని సుమారు రాత్రి 8:30 ప్రాంతంలో ఖాళీ ఆష్ ట్యాంకర్ ను ఆపి ఒంటి గుడిసెకు వెళ్లి వస్తానని వెళ్లి వచ్చేలోగా ఆష్ ట్యాంకర్ కనిపించలేదని రాత్రి పదిన్నరకు ఫోన్ చేశారని లోన ఉన్నవారు కూడా లేరని తెలుపగా తను ఆష్ ట్యాంకర్ కొరకు వెతికి, దొరకనందున జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ కేసు నమోదు




చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.మల్లయ్య స్వామి గౌడ్ దర్యాప్తులో 2015 జూన్ 10వ తేదీ న లారీ దొరికినందున దర్యాప్తు అనంతరం ఈసం వీరస్వామి, ఏనుకూరు మండలం గంగుల నాచారం కు చెందిన పూనం వెంకటేశ్వర్లు ఏరియాస్ వెంకటేష్ ల ఇద్దరిపై కోర్టులో చార్జ్షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఆరుగురు సాక్షులను విచారించారు. పై ఇద్దరిపై నేరమ రుజువు కాగా, సెక్షన్ 411 ఐపిసి ప్రకారము ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ ను పి ప్రసాద్, నాగలక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ పి ప్రవీణ్, లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, జూలూరుపాడు పిసి( కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) పి.ఉపేందర్ రావు సహకరించారు.

# ఘనంగా అంబేద్కర్ 68వర్ధంతి

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా సివిల్ కాంట్రాక్టు కార్మికుల సమక్షంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సేవా రత్న అవార్డు గ్రహీత గుడెల్లి యాకయ్య మాట్లాడుతూ పెదాలపాలిటీ పెన్నిధి దళిత రత్న భారత రత్న రాజ్యాంగ నిరుమాత బడుగు భళాహేనుల కోసం ఎంతో శ్రమించదని చివకి కొవ్వతి లాగా కరిగి పొయ్యాడని తెలియచేసాడు. ఈ కార్యక్రమంలో వి ప్రభాకర్, గిరి, విజయ్, ఆడమ్ చిన్న, మోహన్ కుమార్, నాగేంద్ర, శ్రీనివాస్, శశికాంత్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావు కాలనీ రోడ్డుకు టింబర్ డిపో ఫారెస్ట్ భూమిని ఇవ్వాలి : అటవీ శాఖకు విన్నపం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** వెంగళరావు కాలనీ రోడ్డుకు టింబర్ డిపో ఫారెస్ట్ భూమిని ఇవ్వాలని హనుమాన్ యువజన సంఘం అధ్యక్షులు ఆరుద్ర సత్యనారాయణ కోరారు.బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ అధికారి అయినా



జి కృష్ణ. గౌడ్ ఐఎఫ్ ఎస్ ని సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలసి అటవీశాఖ ఆటంకాన్ని తొలగించుటకు వినతి పత్రం అందజేసారు. 1974లో నాటి ప్రభుత్వం ఎస్ సి,ఎస్ టి, బిసి, నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి అట్టి ప్రాంతానికి వెంగళరావు కాలనీ అని నామకరణం చేసి ఈ ప్రాంతానికి ప్రధాన రహదారి సౌకర్యం లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామనీ, 47 సంవత్సరా అన్వేషణ అనంతరం 2020లో ఆనాటి జిల్లా కలెక్టర్ 4,000 మంది అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష మేరకు రోడ్డు సౌకర్యం కలిగించమని పాల్వంచ రెవిన్యూ , మున్సిపాలిటీ వారికి ఆదేశాలు జారీ చేసారన్నారు. అనంతరం 2923 అడుగుల రోడ్డు పూర్తి చేయుటకు రూ 15.లక్షల వ్యయంతో మెటల్ రోడ్డు వేశారని, రూ 35 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నదని, రూ 80 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. కేవలం పొడవు 626 అడుగులు%ఇ% వెడల్పు 23 అడుగులు = 1600 యాడ్స్ అనగా ఎకరా 0.13 గుంటల భూమి టింబర్ డిపో. జిటిడి పరిధిలో ఉన్నదని ఆ భూమికి ఫారెస్ట్ వారి ఆటంకాన్ని తొలగించి 4,000 మంది ప్రజల 47 సంవత్సరాల సుదీర్ఘ ఆకాంక్ష నెరవేర్చాలని అన్ని వర్గాల ప్రజల తరఫున కోరారు. ఫారెస్ట్ టింబర్ డిపో గేటు ఆటంకాన్ని తొలగించుటకు సహకారం అందించాలని కోరారు. గేటు ఆటంకాన్ని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని. జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్ హామీ ఇచ్చారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సుదీర్ఘ ఆకాంక్ష నెరవేర్చుటకు కృషి చేస్తున్నటువంటి స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కలెక్టర్, పాల్వంచ డివిజన్ ఫారెస్ట్ అధికారి.డి ఎఫ్ ఓ, . పాల్వంచ తహసీల్దారు, పాల్వంచ మున్సిపాలిటీ కమిషనర్ కి వెంగళరావు కాలనీలో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** పబ్బతి ప్రసాద్, రాణి దంపతుల 48వ పెళ్లి రోజు, అదేవిధంగా పబ్బతి రవికిరణ్, లక్ష్మి దంపతుల 18వ పెళ్లి రోజు సందర్భంగా వారు బుధవారం ఇద్దరు బీద ఆర్యవైశ్యులకు ఒక నెల



రోజుల పాటు కిరాణా సరుకులు, బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పట్టణ అధ్యక్షులు దారా నగేష్, ప్రధాన కార్యదర్శి కొదుమూరు సురేష్ బాబు, డీ ఎస్ ఎస్ వి యం కె బాబు (శ్రీనివాస్), ఉప్పల శ్రీనివాస్, కొయ్యడ నగేష్, కొయ్యడ రాజశేఖర్, కూర ప్రసాద , దారా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు అందించాలి తహసిల్దార్‌కు వినతి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల అమలు గ్రామ సభల కార్యక్రమాలలో అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపి ఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శిదర్శివర్గ సభ్యులు సి వై పుల్లయ్య డిమాండ్ చేశారు.బుధవారం కొనిజర్లలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపుమేరకు కొనిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం తహసీల్దార్ కార్యలంలో యూడిసి గిరి కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా, సి వై పుల్లయ్య మాట్లాడుతూ, పేదలు,అతినిరుపేదలైన వారికి, ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆరోపించారు.అనర్హు లకు సంక్షేమ పథకాలను వర్తింపజేయటం



సరైంది కాదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తడకమల్ల సీతారాములు, డివిజన్ నాయకులు పాశం అప్పారావు, నువ్వు నునావత్ శ్రీనివాస్, వద్దే సత్యం, చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు,తడకమళ్ల సీతారాములు కార్యదర్శి, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

**మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలి. సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్.**





ఖమ్మం (సూర్య బ్యూరో):

రేషన్ కార్డులు లేని వారికి వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి ఖమ్మం మున్సిపల్ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలి సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్ డిమాండ్. ఈరోజు ఖమ్మం 3 టౌన్ లో స్థానిక 30 వ డివిజన్లో ఏప్రిల్ లో జరిగే సిపిఎం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సుందరయ్య నగర్ లో ఇంటింటికి సిపిఎం అనే కార్యక్రమంలో ప్రతి గడపకు కరపత్రాలు పంచుకుంటూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి 6న ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఆర్గ్యారంటీలలో ముఖ్యంగా ప్రజలందరికీ అవసరమైంది సంక్షేమ పథకాలకు అడిగేది రేషన్ కార్డు అలాంటి రేషన్ కార్డులను ప్రభుత్వం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నది మళ్లీ సంవత్సరం తర్వాత జనవరి 26న మళ్లీ కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకుంది. రేషన్ కార్డులలో చాలామంది పెం డ్లిల్లు అయినాయి. పెండ్లి అయిన తర్వాత భార్య భర్తలు కుటుం బాలు వేరుగా ఏర్పడ్డాయి కానీ వారికి ఎంత మాటకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. కొంతమందికి రేషన్ కార్డులు జారీ అయిన కూడా పిల్లల పేర్లు చేర్పులు మార్పులు కు అవకాశం లేకుండా పోయింది . కాబట్టి వెంటనే కొత్త రేషన్ కార్డులలో నిరంతర ప్రక్రియ గా చేర్పులు మార్పులకు అవకాశం ఉండేటట్లు ప్రత్యేక యాప్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సేవ కేంద్రాలలో ఆ వెసులుబాటును కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు రంగు హనుమంతచారి,యర్రా. నగేష్, సిపిఎం సీనియర్ శాఖ సభ్యులు పెద్దోజు ఉపేంద్ర చారి, సుగ్గల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నాటికి నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సిద్ధం చేయాలి.- మంత్రి తుమ్మల

**-సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సమీక్ష**

హైదరాబాద్: సూర్య (మేజర్ న్యూస్):

బుధవారం సచివాలయంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న పనులపై పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగామంత్రితుమ్మలమాట్లాడుతూ..నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి సిద్ధిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆయిల్ పాం రైతులకు అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. శివరాంపల్లిలో మెఘా ఆయిల్ ఫ్యాకింగ్ స్టేషన్ ను జూన్ చివరివరకు నిర్మాణం పూర్తి చేసి ఆయిల్ ఫెడ్ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకరావాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కల్లూరి గూడెంలో ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రవాణ కోసం రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ఆయిల్ పాం రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జోగులంబ గధ్వాల జిల్లాలో జూన్ వరకు ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ పునరుద్ధరణ





పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ లో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మలఆదేశించారు.సమీక్ష సమావేశంలోవ్యవసాయచీఫ్ సెక్రటరీ రాఘనందన్ రావు, ఆయిల్ ఫెడ్ ఎండి. యాస్మీన్ బాషా, ఆయిల్ఫె డ్ అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మే నేజర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్.ఆర్ మెనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ 'కర్నాటి'కి ఘన సన్మానం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కర్నాటి రామ కోటేశ్వరరావు ను బోనకల్ మండల కాంగ్రెస్ నాయకత్వం బుధవారం మధిరలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ .రానున్న రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్, బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జనప్రియ కుమార్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి భద్రు నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ నూతన కమిటీకి మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ సత్కారం



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

జిల్లా మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ తరపున టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనన్నకు, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ బుల్లెట్ శ్రీనన్నను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఇరువురికి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు . ఈ కార్యక్రమంలో మధిర, వైరా, సత్తుపల్లి, ఖమ్మం నగర పాలక సంస్థ నాయకులు దాసరి నాగరాజు, బచ్చలకూరి సైదులు, శ్రీనివాస్ రెడ్డి, కుక్కల సతీష్, గుంటూరు ఉపేందర్, ఎర్ర సాయిరాం, కృష్ణ, బుర్రి నాగేశ్వరరావు , ఒలికి గోపయ్య, వీరబాబు , ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యంలో ఫాగ్సి సహకారం తో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఖమ్మం లోని అన్ని గైనాకలజీ డాక్టర్స్ హాస్పిటల్స్ లో ఉచితంగా ఏర్పాటు చేసినట్లు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, కార్యదర్శి డాక్టర్ కే జగదీష్ బాబు, ఫాగ్సి బాధ్యులు డాక్టర్ రెహనా బేగం, రేడియాలజీ బాధ్యులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్, గర్భకోశ, గర్భశాయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ కి సంబంధించి ఉచితంగా చూడబడుతుందన్నారు. డాక్టర్ సిఫార్సు మీద అవసరమైన వారికి మమో గ్రామ్, అల్ట్రా సౌండ్ లాంటివి తగ్గింపు ధరలలో అన్ని స్కాన్ సెంటర్స్ చేయబడుతుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలసినదిగా కోరారు.

## థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ రేట్ తీసుకున్న కొరిపల్లి శ్రీనివాస్ ను శాలువా కప్పి అభినందనలు

**– తెలియజేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**



ఖమ్మం (సూర్య బ్యూరో):

శ్రీ అభయ హాస్పిటల్, కూరపాటి పిల్లల వైద్యశాల చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ డాక్టరేట్ పొందిన కొరిపల్లి శ్రీనివాస్ ని ఖమ్మం శ్రీ అభయ హాస్పిటల్ వైరా రోడ్డు ఖమ్మం నందు శాలువా కాపీ అభినందనలు తెలిపి మాట్లాడుతూ తల్లి తండ్రి కూతురు పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు ప్రజలకు చేస్తున్న సేవ కు మంచి గుర్తింపునిచ్చి “డాక్టర్ రేట్ “ తీసుకున్నందుకు అభినందనలు తెలియజేసినారు శ్రీ అభయ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ స్టాఫ్ నాగేశ్వరరావు నజీర్ రవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు కొరిపల్లిశ్రీనివాస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.